ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 25 మార్చి 2025



రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:24 (మంగళవారం సాయంత్రం)
సహర్: 4:49 (బుధవారం ఉదయం)

జమిలి ఎన్నికలతో ఆర్థిక భారం తగ్గుతుంది.. 7

వాస్తవాలకు చిరునామా 'ఆంధ్రజ్యోతి'

- 22 ఏళ్లుగా బహుమతులు ఇవ్వడం అభినందనీయం
- 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక వాస్తవాలను నిక్కచ్చిగా చెప్పి పాఠకులను ఆకట్టుకుంటోందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్, బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠకుల నుంచి వచ్చిన కూపన్లలో నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ బహుమతి బైక్‌ను ఎన్టీపీసీ రామగుండంకు చెందిన శ్వేత శ్రీహర్ష గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి రిఫ్రిజిరేటర్‌ను గోదావరిఖనికి చెందిన గొడుగు శివకృష్ణ, తృతీయ బహుమతి ఎల్‌ఈడీ టీవీని కరీంనగర్ కశ్మీరుగడ్డకు చెందిన అన్వర్ హుస్సేన్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం లక్కీ డ్రా నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు వంద మందికి కన్సోలేషన్ బహుమతులను అందించడం అభినందనీయమన్నారు. బహుమతులు అందుకున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతో ఫోన్‌లో మాట్లాడగా వారు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. డ్రాకు 20 వేలకు పైగా కూపన్లు వచ్చాయంటే పాఠకుల్లో 'ఆంధ్రజ్యోతి'కి ఉన్న ఆదరణ తెలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అడ్వర్టయిజ్ మెంట్) దండ జనార్దన్‌రెడ్డి, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సందవేని శ్రీనివాస్, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ పాపారావు, సిబ్బంది బొంగోని శ్రీనివాస్, జె రాజేందర్, శ్రావణ్ కుమార్, గజవాడ ఆంజనేయులు, అయిలేని సురేందర్‌రెడ్డి, బిట్ల లక్ష్మణ్, ఎండీ షకూర్, దాడి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కన్సోలేషన్ బహుమతుల వివరాలు 7లో..



డ్రా తీస్తున్న కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పక్కన బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సిబ్బంది



ప్రథమ బహుమతి విజేతతో మాట్లాడుతున్న కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

ఆంధ్రజ్యోతిలో వార్తలు బాగుంటాయి



– అన్వర్‌హుస్సేన్, కరీంనగర్, తృతీయబహుమతి విజేత

ఆంధ్రజ్యోతి దినపత్రిక యాజమాన్యం పాఠకుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న లక్కీడిప్ కార్యక్రమంలో ఈసారి నాకు థర్డ్ ప్రైజ్ ఎల్‌ఈడి టీవీ రావడం సంతోషంగా ఉంది. నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో పాన్‌షాప్ నిర్వహిస్తూ ఉంటాను... ఆంధ్రజ్యోతిలో వార్తలు చాలా బాగుంటాయి... డ్రాలో బహుమతి గెలుచుకోవడంతో మరింత అభిమానం పెరిగింది.

ఆనందంగా ఉంది...



శ్వేతశ్రీహర్ష, ప్రథమ బహుమతి విజేత, ఎన్టీపీసీ

నేను ఐదు సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి చందాదారుగా ఉన్నాను. క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతిని చదువుతాము. డ్రాలో నాకు ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. పాఠకులకు బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతి చదువుతా..



– గొడుగు శివకృష్ణ, ద్వితీయ బహుమతి విజేత, గోదావరిఖని

ఆంధ్రజ్యోతి కార్, బైక్ రేసులో రెండో బహుమతి రావడం ఆనందంగా ఉంది. నేను 'ఆంధ్రజ్యోతి'ని క్రమం తప్పకుండా చదువుతాను.

పూర్వ విద్యార్థుల విరాళం

చెన్నూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పూర్వ విద్యార్థులు సోమవారం వస్తువులను విరాళంగా అందించారు. పూర్వ విద్యార్థులు మహేష్, శేఖర్‌లు కలిసి రూ. 25 వేల విలువైన బీరువా, రెండు సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. అలాగే శ్రీనివాస్ మౌత్‌పీస్, కేబుల్‌ను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పట్వర్ధన్, వైస్ ప్రిన్సిపల్ కిశోర్‌కుమార్, రామకృష్ణ, సర్వర్‌పాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

చెన్నూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మదన పోచమ్మ ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భక్తులు పాల్గొనాలని కోరారు.

రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భీమారం, మార్చి24(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విడిభాగాలు పనిముట్లు రైతులకు సబ్సిడీ ధరల మీద అందిస్తున్నామని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. వ్యవసాయానికి సంబంధించిన రూట్‌వేటర్స్ 3, బ్యాటరీ స్ప్రేపంపులు 5, పవర్ స్ప్రే పంపులు 5, కల్టివేటర్స్ 2 ప్రభుత్వం నుంచి సబ్సిడీ సగం ధరలకు అందనున్నాయని ఇందులో 12 యూనిట్స్ జనరల్ క్యాటగిరికి కేటాయించి, 3యూనిట్స్ ఎస్సీ క్యాటగిరికి వినియోగించారని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు భీమారం రైతు వేదిక వద్ద గల కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

సమయం దాటినా తెరువని కేంద్రం

లక్సెట్టిపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డులో గల అంగన్‌వాడీ కేంద్రం ఇష్టం వచ్చిన సమయానికి తెరుస్తున్నారంటూ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రతీ రోజు ఉదయం 8.30గంటలకు తెరువాల్సిన కేంద్రం 9దాటిన కూడా తెరువక పోవడంతో చిన్నారుల తల్లితండ్రులు కేంద్రం వద్ద పడి గాపులు కాస్తున్నారు. ఈ విషయమై సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమతకు కేంద్రం మూసి ఉందంటూ సరుకులు సమయానికి ఇవ్వడం లేదని పలువురు పిర్యాదు చేయడంతో సీడీపీవో దృష్టికి తీసుకుపోయామని కేంద్రం నిర్వాహకురాలిపై విచారణ చేపట్టి మెమో జారీ చేసామన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, మార్చి24(ఆంధ్రజ్యోతి): వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవో, ఎంపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని తెలిపారు. నీటి సమస్య తలెత్తుతే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వేసవిలో వడ దెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పంచాయతీ రాజ్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. తాగునీటి పైప్‌లైన్‌లేని గ్రామాల్లో ట్యాంకర్ సాయంతో నీటి సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిక్రిష్ణ, నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు

నస్పూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఆకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాదవరపు వెంకటరమణారావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట వారు మాట్లాడుతూ హాజీపూర్, లక్సెట్టిపేట, దండేపల్లి మండలాలతో పాటు జిల్లాలో ఇతర ప్రాంతాల్లో ఆకాల వర్షం వలన మొక్కజొన్న, వరి, తదితర పంటలు నేలవాలిపోయాయన్నారు. చేతికందే సమయంలో వర్షం నష్టం కలిగించిందన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులకు పంట నష్టం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో రైతుల తరుపున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా రాష్ట్ర నాయకులు మోటపలుకుల తిరుపతి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం స్వామి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్, తిరుపతి, మల్లేష్, గంగారెడ్డి, రమేష్, రాజేశ్ పాల్గొన్నారు.

సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలి

విద్యాశాఖాధికారికి వినతి

మంచిర్యాలక్రైం, మార్చి24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాధికారి యాదయ్యకు ఆ సంఘం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులుగా జిల్లా విద్యాశాఖకు ఉపాధ్యాయులకు వారధిగా ఉంటున్నామని విద్యాశాఖలో జరిగే ప్రతి విషయంలో తమ సాకారం ఉంటుందని, ఇలాగే కొనసాగించేందుకు రెండు నెలలకు ఒక సారి అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో డీటీఎఫ్ సంఘం నాయకులు రమేష్, జయ క్రిష్ణ, టీఎస్‌యుటీఎఫ్ నాయకులు చక్రపాణి, రాజవేణు, ఎస్‌జీటీయూ సంఘం నాయకులు శ్రీకర్, రాజేందర్, టీపీటీఎఫ్ నాయకులు సంజీవ్, ఆర్‌యుపీపీ నాయకులు సత్యనారాయణ చారిలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం

కలెక్టర్ కుమార్ దీపక్

కలెక్టరేట్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి అందిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్‌కు చెందిన మెంగని శ్రీనివాస్ మందమర్రి శివారులోని తన భూమిని తెలియకుండా అక్రమంగ పట్టా చేసుకున్నారని, ఈ విషయంపై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నందున ఈ భూమి ఎలాంటి లావాదేవీలు, పట్టా మార్పులు జరుకుగండా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక ప్రతినిధి నగురారపు సుమన్ దరఖాస్తులో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి దివ్యాంగుడికి కేటాయించాలని, 40శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్‌కార్డు జారీ చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేలా అవకాశాం కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు పెంఛన్ పెంచాలని, సదరం శిబిరాలలో స్లాట్‌లను 100కు పెంచాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగాచర్యలు తీసుకుంటామని తెలిపారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

వడదెబ్బ నుంచి కాపాడుకోవాలి

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా గురయ్యే వడదెబ్బ నుంచి ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవా రం నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆర్‌డీవో శ్రీనివాస్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీశ్‌రాజ్ జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావుతో కలిసి వడదెబ్బ నివారణ పై చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలు అవగాహన కల్పించారు. ఉప జిల్లా వైద్యాధికారులు ఉన్నారు.

గట్రావుపల్లికి ఆర్టీసీ బస్సు నడపాలి

కాసిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గట్రావుపల్లికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం మండల ప్రజావాణిలో కాసిపేట తహసీల్దార్ భోజన్నకు బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ వినతి పత్రం అందించారు. రోడ్లకిరువైపులా చెట్లు పెరిగి రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని, దీంతో బస్సు రావడానికి ఇబ్బందిగా ఉందని బస్సును నిలిపివేశారన్నారు. చెట్లను తొలగించి బస్సును పునరుద్ధరించాలని కోరారు. బీజేపీ నాయకులు శంకర్ పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

కాసిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని మహిళ రైతులందరికి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో కోరారు. బ్యాటరీ స్ప్రేర్స్, పవర్ స్ప్రేర్స్, రోటే వేటర్ల కోసం 26లోగా కేవలం మహిళ రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

స్వయం సహాయ సంఘాలకు బాసటగా నిలవాలి

జిల్లా సహకార అధికారి మోహన్



మాట్లాడుతున్న జిల్లా సహకార సంఘం అధికారి మోహన్

కలెక్టరేట్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): సామాజిక, ఆర్థిక రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించేందుకు స్వయం సహాయ సంఘాలను ప్రోత్సహిం చాలని జిల్లా సహకార శాఖ అధికారి బి. మోహన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకొని స్వయం సహకార సంఘాల మధ్యన సమన్వయంతో ఆర్థిక పురోగాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సహకార సంఘాలకు పెట్రోల్ పంపులు, మార్కెటింగ్ రంగంలో మహిళలను ప్రోత్సహించి వారి ఆర్థిక స్వావలంభనకు కృషి చేయాలన్నారు. మత్స్యశాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ డైరీ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా మహిళలు పాలకేంద్రాలతో ఆర్థిక పురోగతి సాధించాలన్నారు.

రైతు ఉత్పత్తి సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లను స్థాపించుకొని స్వయం సమృద్ధి సాధించుకో వాలన్నారు. జిల్లా డైరీ డెవలప్‌మెంట్ మేనేజర్ నవీన్, రవీం దర్‌రావు, హన్మంతురెడ్డి, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

రామగుండం సీపీ అంబర్‌కిషోర్‌ఝా



కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

కోటపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సోమవారం కోటపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలను, మావోయిస్టులకు సంబంధించిన కదలికలు, సానుభూతిపరులు, మిలిటెంట్లు తదితర అంశాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందిని ఫిర్యాదుల వివరాలపై ఆరా తీశారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను తెలుసుకుని వారికి భరోసా నమ్మకం కల్పించాలని సూచించారు. పోలీసులకున్న సౌకర్యాలు, సమస్యలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్రరావు, ఎన్‌బీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, రూరల్ సీఐ సుధాకర్ ఉన్నారు.

కన్నెపల్లి: కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌ను సోమవారం రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మావోయిస్టుల పోస్టర్‌లను పరిశీలించి వారి గురించి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఎన్‌బీ ఇన్‌స్పెక్టర్ కరునాకర్, ఎస్ఐ గంగారాం పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది



పదోన్నతి చిహ్నాంను అలంకరిస్తున్న రామగుండం సీపీ

మంచిర్యాలక్రైం, : పదోన్నతి పొందడం ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఏఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు పదోన్నతి చిహ్నాం అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతితోనే పోలీసులకు గుర్తింపు వస్తుందని మంచి పనితీరు కనబరిచి మంచి పదోన్నతులు పొందాలన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసీపీ రామవేంద్రరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం, పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

ఇట్లు సం/- నోముల రాజ్‌కుమార్
అడ్వకేట్/లీగల్ అడ్వయిజర్
రూం నెం. 15, కోర్టు కాంప్లెక్స్, మంచిర్యాల
సెల్: 9849214324

సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగ ప్రకటన

లింగభేద, హింసాత్మక బాధితుల మనుగడ మద్దతుకొరకు భారత ప్రభుత్వ ప్రాజెక్టుకు దిగువ ఉద్యోగాల కొరకు తగిన అభ్యర్థుల నుండి సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ దరఖాస్తులు కోరుచున్నది.

క.సం	ఉద్యోగం	ఉద్యోగాల సంఖ్య	ప్రతిఫలం రూ.లో నెలకి	అర్హత
1.	లీగల్ కౌన్సిలర్	1	25,000/-	[illegible]
2.	కేస్ వర్కర్ (షిఫ్ట్ వైజ్ మహిళా అభ్యర్థులు మాత్రమే)	1	20,000/-	[illegible]
3.	సెక్యూరిటీ గార్డ్ (షిఫ్ట్ వైజ్)	1	12,500/-	[illegible]

దరఖాస్తులకు ఆఖరి తేదీ : 25 మార్చి 2025 నుండి 31 మార్చి 2025 లోపు మీ బయోడాటాను sahaya2001@gmail.com కు పంపవలెను. సెల్ : 9440958067. చిరునామా : సఖికేంద్రం (One Stop Centre), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ దగ్గర, కాలేజ్ రోడ్, మంచిర్యాల జిల్లా-504208, Mail ID : sakhimncl2019@gmail.com

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

నకిలీ విత్తనాల నిందితుల అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ భాస్కర్

తాండూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం తాండూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చలాపూర్, గోపాల్‌నగర్‌కు మధ్యలోని సన్యాసి మఠం వద్ద డీసీఎం వ్యాన్‌లో నుంచి కారులో నకిలీ విత్తనాలను డంప్ చేస్తున్నారనే సమాచారం మేరకు తాండూర్ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా అందులో పత్తి విత్తనాలు ఉన్నాయన్నారు. 247 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అచ్చలాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు కొనుగోలు దారులు వీటిని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని రవాణాసరఫరా చేస్తున్న ముగ్గురు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితులు శెగ్గం సందీప్, గాడిపెల్లి సత్యనారాయణ, బోగె సాయికిరణ్‌కుమార్, మైదాం నారాయణ, కుంచె వెంకటేష్, కోడపల్లి సత్యం, పప్పుల తిరుపతిలను అదుపులోకి తీసుకోగా మనోహర్‌రెడ్డి, మల్లేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుకున్న నకిలీ విత్తనాల విలువ 6,17,500 రూపాయలు ఉంటుందని తెలిపారు. డీసీఎం వ్యాన్, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తాండూర్ సీఐ కుమారస్వామి, ఎస్‌ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు పట్టివేత

- ఆరుగురు నిందితుల అరెస్టు

మందమర్రిటౌన్/కాసిపేట మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపకు చెందిన గుడిమల్ల చంద్రయ్య ఇంటిని కేంద్రంగా చేసుకుని కొంత కాలంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారనే సమాచారంమేరకు ఆదివారం సాయంత్రం దేవాపూర్ పోలీసులు చంద్రయ్య ఇంటిపై దాడి చేసినట్లు తెలిపారు. ఇంట్లో 50 కిలోల నకిలీ విత్తనాలు లభించినట్లు తెలిపారు. తాండూర్ మండలం కిష్టంపేటకు చెందిన కూనారపు బాలకృష్ణ, మందమర్రి శ్రీపతినగర్‌కు చెందిన మహ్మద్ సాహెబ్ జానీ ,ముల్కల సుధీర్, మందమర్రి 1వ జోన్‌కు చెందిన గోవిందుల శంకర్, గుడిమల్ల చంద్రయ్యలు కలిసి ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారన్నారు. దాడి చేసి 50 కిలోల పత్తి విత్తనాలతో పాటు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న విత్తనాల విలువ సుమారు రూ. 1.25 లక్షలు ఉంటుందని తెలిపారు. నిర్మల్ జిల్లాకు చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాసిపేట మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. సమావేశంలో దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు, పోలీసులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నాలుగు మేకల మృతి

బెజ్జూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం రాత్రి కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి చెందాయి. మండల కేంద్రానికి చెందిన కావుడె బక్కయ్యకు చెందిన నాలుగు మేకలు ఇంటి పేరటిలో కట్టివేశారు. ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో మేకలపై కుక్కలు మూమ్మడిగా దాడి చేయడంతో మేకలు మృత్యువాత పడ్డాయి. ఒక మేకకు తీవ్ర గాయాలు అయినట్లు బాధితులు తెలిపారు. సుమారు రూ.40 వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు యజమాని బక్కయ్య తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

మంచిర్యాలక్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం చున్నంబట్టివాడకు చెందిన అటి కేటి సతీష్‌ను గాయపరిచిన శ్రీధర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అటికేటి సతీష్ ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 18న ఆర్టీసీ డిపోవైపు వెళ్తుండగా మార్గమధ్యలో హమాలీవాడ రేషన్‌షాపు వద్ద మోటర్ సైకిల్‌తో ఎదురుగా వస్తూ ఢీకొనడంతో సతీష్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీధర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత.

దండేపల్లి,మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండల కేంద్రానికి చెందిన బోర్లకుంట ప్రశాంత్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు బాధితుడికి సోమవారం అందజేశారు. ప్రశాంత్ ఈనెల 5న దండేపల్లి బస్టాండ్‌కు వస్తుండగా తన మొబైల్‌ఫోన్ పోగొట్టుకు న్నాడు. దండేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను రికవరి చేసి సోమవారం ప్రశాంత్‌కు అందించారు.

క్రెడిట్ కార్డు పేరిట రూ.60 వేలు టోకరా

కాగజ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన రాజు అనే వ్యాపారికి క్రెడిట్ కార్డు పేరిట రూ60వేలు టోకరా చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. రాజు రెండ్రోజు క్రితం క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. వెరిఫికేషన్ చేస్తామని చెప్పి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఓటిపి వస్తోందని, వెంటనే చెప్పాలని రాజుకు సూచించారు. వచ్చిన ఓటీపీ చెప్పగా అకౌంటులో ఉన్న రూ.60వేలు దశల వారీగా కట్ అయ్యాయి. అనుమానం వచ్చిన రాజు సైబర్ క్రైంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు సంబంధించిన లావాదేవీలు పూర్తిగా నిలిపివేశారు. అలాగే సెల్ నంబరును కూడా బ్లాక్ చేశారు.

దొంగతనం కేసులో దంపతులకు జైలు శిక్ష

బెల్లంపల్లి, మార్చి24(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బజార్ ఏరియా ముఖేశ్ బట్టల దుకాణంలో దొంగతనానికి పాల్పడిన దంపతులు షేరిన్, బద్రుద్దీన్‌లకు ఆరు నెలల జైలు శిక్ష, రూ.50 జరిమానా విధిస్తు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముకేశ్ సోమవారం తీర్పు ఇచ్చినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. 2022 నవంబరు 6న ముఖేశ్ దుకాణంలో తాళాలు పగులకొట్టి 250 గ్రాముల బంగారు బిస్కెట్లు, రెండు మొబైల్‌ఫోన్‌లు, ఐదువేల రూపాయలను దొంగలించారు. దుకాణ యజమాని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌హెచ్‌వో ముస్కే రాజు కేసు దర్యాప్తు చేశారు. ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో దంపతులకు జైలు శిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

బెల్లంపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ బెల్లంపల్లికి చెందిన తాజ్‌బాబా, ఇర్ఫాన్ బాబా, వాసాల గిలిక్రిస్ట్, సంతోష్ కొన్నిరోజులుగా గంజాయికి బానిసై మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో గంజాయి కొనుగోలుచేసి బెల్లంపల్లికి తీసుకొచ్చి సేవించేవారన్నారు. దీంతోపాటు తక్కువ ధరకు గంజాయిని తీసుకొచ్చి పట్టణంలో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నలుగురి యువకులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

పోలీసుల తనిఖీలు

కన్నెపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుర్జాపూర్‌లో పోలీసులు పలువురి ఇళ్లలో సోమవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ గంగారాం మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఉన్నాయనే సమాచారం మేరకు అనుమానితుల ఇళ్లలో తనిఖీలు చేపట్టామన్నారు. నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని సూచించారు. గ్లైఫోసిట్ విత్తనాలు వాడడం వల్ల రైతులకు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



ఆరబెట్టిన మిర్చి పంట

లోడ్ చేస్తున్న రైతులు

రవాణా భారం..

'గిట్టుబాటు' దూరం

- పెట్టుబడి సైతం మిగిలే పరిస్థితి లేదని ఆవేదన
- తీవ్ర నష్టాల్లో మిర్చి రైతులు

కౌటాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మిర్చి పంట లాభసాటిగా ఉంటుందని గంపెడాశలతో పంట వేసిన రైతుల కన్నీటి బాధ వర్ణణాతీతం. పంట వేసిన నాటి నుంచి పంట అమ్మే వరకు ఖర్చులు తడిసి మోపెడవు తున్నాయి. తాము పెట్టిన ఖర్చులు కూడా మిగిలే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో లాభసాటిగా ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం పంట సరిగ్గా రాకపోవడం దానికి తోడు మార్కెట్‌లో ధర పలకకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. గతంలో క్వింటాలుకు 2,500 రూపాయల నుంచి 3,000 రూపాయలు పలికిన మిర్చి ధర నేడు 1000 రూపాయల నుంచి 1300 రూపాయలు పలుకుతుండడంతో రైతుల కష్టాలు చెప్పుకోలేని విధంగా ఉన్నాయి. గతంలో రైతుల అప్పులను తీర్చిన మిర్చి పంట మళ్లీ తమను అప్పుల ఊబిలోకి నెట్టుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గత ఏడాది నాగ్‌పూర్‌లో కౌటాల ప్రాంత మిర్చి పంటలకు అధిక డిమాండ్ ఉండేది. ప్రస్తుతం డిమాండ్ లేకపోవడంతో దూర భారమైనా వరంగల్ ప్రాంతానికి పంటను అమ్ముకునేందుకు రైతులు వెళ్తుండగా కనీసం తమ కష్టార్జితం కూడా రావడంలేదని రైతులు వాపోతున్నారు. గత ఏడాది 727 ఎకరాల్లో మిర్చి పంట వేశారు. అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో రైతులు ఈ ఏడాది 1400 ఎకరాలకు పైగా మిర్చి పంటను వేశారు. ఈసారి మిర్చి పంటకు మందుల భారం ఎక్కువైనప్పటికీ దిగుబడి కూడా సరిగ్గా రాలేదు. దీనికి తోడు మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ నుంచి వచ్చిన కూలీల రేట్లు పెరగడం, పంటను విక్రయించేందుకు దూర ప్రాంతాలకు తీసుకెళ్లడం మరింత నష్టాల్లోకి నెడుతోంది. రైతులు తాము పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. రైతులు ప్రతీ సంవత్సరం ఒకే రకం పంట వేయకుండా పంట మార్పిడి చేసినట్లయితే కొంత లాభం చేకూరుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. గతంలో కౌటాల మండలంలోని తాడేపల్లి గ్రామంలో మొదట సోయాబీన్ పంట ఆ తరువాత పత్తి పంట, నేడు మిర్చి పంటతో అధిక లాభాలు పొందారు. ప్రస్తుతం మళ్లీ పంట మార్పిడి చేస్తే లాభాలు వచ్చే అవకాశం ఉంది.



మిర్చిని బ్యాగుల్లో నింపుతున్న రైతులు

మార్కెట్‌లేక ఇబ్బందులు

హనుమంతు, రైతు, కౌటాల



మిర్చి పంటను కాగజ్‌నగర్ ప్రాంతంలో మార్కెట్ లేకపోవడంతో వరంగల్ లేదా నాగ్‌పూర్‌కు తీసుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో దూరాభారంతో ఇబ్బందులకు గురవుతున్నాం. పెట్టిన ఖర్చులు రాక ఇబ్బందులు పడుతుంటే గంపెడాశతో మార్కెట్‌కు పోతే గిట్టుబాటు ధర లభించక చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి నెలకొంది.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బోయర్ ప్రవీణ్, రైతు, కౌటాల



మిర్చి రైతులు తమ పంటలను విక్రయించేందుకు దూర భారం తగ్గించేలా దగ్గర ప్రాంతంలో మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. లేదా కోల్డ్ స్టోరేజీ అయినా ఏర్పాటు చేస్తే రైతులకు దూరభారం తగ్గుతుంది. మంచి ధర పలికినప్పుడు పంటను అమ్ముకునే వీలుంటుంది.

ఈదురు గాలుల వాన

సిర్పూర్(యు), మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. ఈ సందర్భంగా గంట పాటు ఈదురు గాలులు బలంగా వీచాయి. అదే విధంగా వడగళ్ల వాన కురిసింది. వారం రోజులుగా ఎండలు మండుతుండగా అకాల వర్షం కురువడంతో వాతావరణం కొంత చల్లబడింది.

పోడు సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో పోడు సమస్యను పరిష్కరించాలని సోమవారం అసెంబ్లీలో సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు ప్రస్తావించారు. పత్తి కట్టె తీసే దశలో ఫారెస్టు అధికారులు కందకాలు తవ్వుతున్నట్టు పేర్కొన్నారు. దీంతో పోడు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నట్టు సభా దృష్టికి తెచ్చారు. రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య జాయింట్ సర్వే నిర్వహించకపోవడంతో భూ సమస్యలు తలెత్తుతున్నాయని అసెంబ్లీలో వివరించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

జైనూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖద్, సీనియర్ నాయకులు మర్సకోల సుదర్శన్ ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు.

కులమతాలకు అతీతంగా జైనూర్‌లో ఇఫ్తార్ విందు కొనసాగుతుందన్నారు. అన్ని మతాల వారు శాంతి మార్గాన్ని అవలంభించి కలిసిమెలసి ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మర్సకోల సుదర్శన్, అఫ్రజ్‌ఖాన్, మూసా, షేక్ అబూ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

కౌటాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ఎస్పీ డీవీ శ్రీనివాస్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా కౌటాల పోలీసుస్టేషన్ ఆవరణలో జిల్లా యువతకు ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిత్య జీవితంలో క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను ప్రోత్సాహం అందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లావ్యాప్తంగా 64 జట్లు పాల్గొంటున్నాయని మూడురోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో ఈ నెల 26న ఫైనల్‌లో మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. యువత ప్రజలు అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలన్నారు. బెట్టింగ్ యాప్, లోన్ యాప్ వంటి వాటి జోలికి వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు సహాయం చేయరాదన్నారు. మానసికోల్లాసం, శారీరక ధృడత్వం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ రామానుజం, సీఐలు ముత్యం రమేష్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, ఎస్సైలు మధుకర్, నరేష్, ప్రవీణ్, కొమురయ్య, రాజు, సందీప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజవాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు..

- కాగజ్‌నగర్ మండలం వంజీరి గ్రామానికి చెందిన లింగయ్య తన పట్టాభూమి నుంచి రైల్వే లైన్ వెళ్లి నందున భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.
- మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సోదారి సమ్మయ్య తన కూతురు సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ మృతి చెందిందని తనకు న్యాయం చేయాలని దరఖాస్తు అందజేశారు.
- చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌కు చెందిన అజిత్ మేస్త్రీ తాను జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పశువుల పాక నిర్మించానని అయిదు నెలలు గడుస్తుఅన్న బిల్లులు మంజూరు కాలేదని ఆర్జీ సమర్పించాడు.
- కౌటాల మండలం బోదంపల్లికి చెందిన రాజ్‌కుమార్ తాను దళితబంధు పథకం కింద రైస్‌మిల్లు నిర్మించుకున్నానని విద్యుత్ సౌకర్యం కల్పించాలని దరఖాస్తు అందజేశారు.
- కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామానికి చెందిన గోదావరి తాను ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంలో గోల్డ్ స్మిత్‌గా శిక్షణ పూర్తి చేశానని రుణ సౌకర్యం కల్పించాలని ఆర్జీ సమర్పించారు.
- ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన పలువురు తమ వార్డులో మురుగు కాలువలు లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

కార్మికులను వేధించడం మానుకోవాలి

హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్



ఐకే1ఏ గని కార్మికులతో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

జైపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులను అధికారులు వేధించడం మానుకోవాలని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్‌బోర్డు సభ్యుడు రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే1ఏ గనిని హెచ్‌ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు తిప్పారపు సారయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కొంతమంది అధికారులు కార్మికులను చార్జిషీట్‌లు ఇస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. సపోర్టుమెన్ కార్మికులు పనిస్థలాల్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా పనిచేస్తున్నారని కానీ అధికారులు వేతనంలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. మ్యాన్ రైడింగ్ ఆపరేటర్లను రెండు రకాల పనులకు వాడుతున్నారని, అర్హతలేని అధికారులు ఇన్‌స్పెక్షన్‌ల పేరుతో చార్జీషీట్‌లు, బెదిరింపు లెటర్లు జారీ చేస్తూ కార్మికులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సమస్యలపై ప్రశ్నించిన కార్మికులను టార్గెట్ చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మ్యాన్ రైడింగ్ నెమ్మదిగా నడవడం వల్ల కార్మికులు పైకి వచ్చే సరికి చాలా ఆలస్యం అవుతుందన్నారు. కింది స్థాయి అధికారులు కార్మికులతో పాటు గనిలోకి వెళ్లి పనిస్థలాలను పర్యవేక్షిస్తూ కార్మికులు వచ్చేటప్పుడు వారితో పాటే వచ్చినట్లయితే గని ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. కార్మికులను వేధించడం మానుకుని ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణపై దృష్టిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, కొమురయ్య, శ్రీనివాస్, సాయికుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

శ్రీరాంపూర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి రీజియన్‌లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం(రక్షణ) రఘుకుమార్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ నియమాలు పాటించాలన్నారు. సమావేశంలో ఎస్‌ఓటు జీఎం సత్యనారాయణ, ఓసీపీల పీవోలు ఏవీ రెడ్డి, టి శ్రీనివాస్, ఏజెంటట్లు రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్లాట్లను కేటాయించాలి

- కలెక్టర్‌కు భూనిర్వాసితుల వినతి

కాసిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కళ్యాణిఖని మెగా ఓసీపీలో ఇళ్ల, భూములు కోల్పోయి తీవ్ర అవస్థలు పడుతున్నామని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు దుబ్బగూడెం భూనిర్వాసితులు వినతి పత్రం అందించారు. కేకే ఓసీపీ ముంపు గ్రామమైన దుబ్బగూడెంలో గత 5 ఏండ్లుగా కేకే ఓసీపీ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పెద్దనపల్లిలో నిర్మిస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పనులను వేగవంతం చేసి ప్లాట్లను అప్పగించేలా చూడాలని కోరారు. భూనిర్వాసితులు దుర్గం శ్రీనివాస్, బూరుగుపల్లి రమేష్, నాగపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను ప్రతి వికలాంగునికి కేటాయించాలని కోరుతూ తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నగురారపు సుమన్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకోకుండా వికలాంగులకు అందజేయాలని కోరారు.



కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

మందమర్రి టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వేసవిలో బొగ్గు బావుల్లో పనిచేస్తున్న కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డా. లోక్‌నాథ్‌రెడ్డి సూచించారు. సోమవారం ఏరియాలోని కేకే ఓసీపై వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జాగ్రత్తలు పాటించకుంటే వడదెబ్బ సోకే అవకాశాలు ఉంటాయని, అంతే కాకుండా ఎండలో ఎక్కువ తిరగవద్దని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలన్నారు. దీర్ఘకాల వ్యాధులు ఉన్న వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి రవిందర్, మేనేజర్ రామరాజు, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్‌కుమార్ యాదవ్, సంక్షేమాధికారి సందీప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులపై అనుచిత వ్యాఖ్యలు తగవు

శ్రీరాంపూర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి) : హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అండర్ మేనేజర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అధికారుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆ వాఖ్యలు తమను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. ఈ మేరకు జీఎం ఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం అదించారు. అధికారులపై యూనియన్ నాయకులు ఇష్టారీతిన మాట్లాడడం తగదన్నారు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీఎంఓఏఐ అఫెక్స్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఏవీ రెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్, మహేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి భీమన్న, ఎస్‌ఓ టు జీఎం సత్యనారాయణ, అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి సహకరించాలి

రెబ్బెన, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి సింగరేణి సహాయ సహకారాలు అందించాలని పలువురు నాయకులు సోమవారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా జీఎం భాస్కర్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గోలేటి సీహెచ్‌పీ నిర్మాణానికి భూమి ఇచ్చిన భూ నిర్వాసితులు, పక్కన దేవులగూడలో లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి సహరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం జీఎంను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులు గౌడ్, లావుడ్య వినేష్ నాయక్, బానోతు రమేష్, జర్పుల రాంకుమార్, అంజుమేర తుకారం నాయక్, ఎస్‌ఓటు జీఎం రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల విభాగానికి స్పందన

భీమారం, మార్చి24(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధశాఖల అధికారులతో ప్రజాఫిర్యాదుల విభాగాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం ఐదు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో మధుసూదన్ పేర్కొన్నారు. రెవెన్యూవిభాగానికి సంబంధించి మూడు, మంచినీటి విభాగానికి సంబంధించి ఒకటి, విద్యుత్‌శాఖకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయన్నారు. మండల ప్రజలు సత్వర పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల విభాగం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎస్‌ఐ శ్వేత, వివిధ శాఖల అధికారులు త్రియంబకేశ్వర్ ఉన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

చెన్నూరు : చెన్నూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి స్పందన కరువైంది. ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఈ ప్రజావాణిలో ఎంపీవో అజ్మత్ అలీ, ఏపీవో గంగాభవాణా, ఏవో యామిని, ఏపీఎం ప్రమీల, మాధవి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

బెల్లంపల్లి రూరల్, మార్చి 24(ఆంధ్రజ్యోతి):గ్రామ పంచాయతీల్లో పనిచేసే కారొబార్, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని సోమవారం పాత బెల్లంపల్లిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గత ప్రభుత్వం తీసుకొచ్చిన51 జీవోను రద్దు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పీటీసీ కారుకూరి రాంచందర్, పాల్గొన్నారు.

రంజాన్ తోఫా కిట్ల అందజేత

గర్మిళ్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 50ముస్లిం పేద కుటుంబాలకు సోమవారం జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి మధుసూదన్‌రెడ్డి రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. రంజాన్ పండగను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, రాజన్న, మల్లారెడ్డి, హైమద్ పాల్గొన్నారు.

కొత్త సర్వీసుల మంజూరు సులభతరం

గర్మిళ్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు మరింత సులభతరం చేశామని మంచిర్యాల విద్యుత్‌సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సర్వీసుల మంజూరులో ఏదైకా కారణం చేత దరఖాస్తును తిరస్కరించకుండా వినియోగదారుడు తగు విధంగా స్పందించడానికి మరో అవకాశం కల్పిస్తున్నాని తెలిపారు. వినియోగదారులు దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తుపై మెసెజ్‌రూపంలో ప్రతిదశను తెలియజేస్తామన్నారు. వినియోగదారులు మరింత సమాచారం తెలుసుకోవడానికి 1912 కు ఫోన్‌చేసి సందేహాలను నివృత్తి చేసు కోవాలన్నారు.

పది లక్షల బీమా చెక్కు అందజేత

జన్నారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవునిగూడ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం రూ. 10 లక్షల బీమా చెక్కును బాధితులకు అందజేశారు. గ్రామానికి చెందిన అజ్మీర రామ్‌సింగ్ గత సంవత్సరం సెప్టెంబరు నెలలో ప్రమాదవశాత్తూ మృతిచెందగా అతని భార్య అజ్మీర రంగికి రూ. 10లక్షల బీమా చెక్కును ఆదిలాబాద్ రీజనల్‌మేనేజర్ ప్రభుదాస్ అందించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ సమీర్, ఏపీఎం బుచ్చన్న, గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమణచైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డ్రాలో కన్సోలేషన్ బహుమతి విజేతలు

మొదటి బహుమతి:
దేవునూరి శ్వేత శ్రీహర్ష,
ఎన్టీపీసీ, రామగుండం, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8099526655, 9849295656

ద్వితీయ బహుమతి:
గొడుగు శివకృష్ణ,
ద్వారకానగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8309186418

తృతీయ బహుమతి:
ఎండీ అన్వర్ హుస్సేన్,
కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్
ఫోన్ నం: 7893860569


ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో పాల్గొన్న కరీంనగర్ యూనిట్ ఏజెంట్లు, సర్క్యులేషన్ సిబ్బంది


డ్రా తీసి విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కల్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్



1. కె. కన్నయ్య, బీసీ కాలనీ, కాగజ్‌నగర్, 6281366104
2. ముస్కం నారాయణ, వట్టెంల, వేములవాడ, 9908281937
3. మాచర్ల మారయ్య, చొప్పదండి,9010943370
4. కొండ జ్ఞానలీల, ఎండపల్లి, జగిత్యాల, 8106944132
5. సత్యనారాయణ, విద్యానగర్, సిరిసిల్ల, 90001611745
6. దూస సుధాకర్, పద్మనగర్, కరీంనగర్, 8121353553
7. ఎం. మెహివిష్, మామిండ్లవాడ, హుజూరాబాద్, 7794898579
8. ఒగ్గరి అయిలయ్య, పూడూరు, కొడిమ్యాల, 9390814171
9. మిట్టపల్లి సుదర్శన్, భగత్‌సింగ్ నగర్, కాగజ్‌నగర్, 996327616
10. పేరాల లక్ష్మీ నారాయణ, మందులపల్లి, చేగుర్తి, కరీంనగర్, 9390275768
11. గుంత శంభయ్య, వరలక్ష్మినగర్, కరీంనగర్, 7893504695
12. మేరుగు శ్రీదేవీ, బజార్ ఏరియా, బెల్లంపల్లి, 9494025380
13. ఎన్. కనకరాజు, రాంనగర్, కరీంనగర్, 9603847790
14. మంచాల రాంబాబు, గ్రెయిన్ మార్కెట్‌రోడ్, జమ్మికుంట, 9849599375
15. గునిగంటి చక్రి, హజీపూర్, మంచిర్యాల, 7386811868
16. ఎ.సాయికిరణ్, మెహర్‌నగర్, కరీంనగర్, 7095131913
17. ఎస్.ఎన్.జీ. వనజ, బ్యాంక్ కాలనీ, సుల్తానాబాద్ 9160957385
18. వాసాల డేవిడ్, క్రిస్టియన్ కాలనీ, పెద్దపల్లి, 9949144075
19. సంబరాజుల ఆయార, నర్సయ్యపల్లి, ధర్మపురి, 9618935562
20. కట్కూరి నరేష్ కుమార్, బోరిగాం, కాగజ్‌నగర్, 9182621056
21. కొండపాక శంకరయ్య, భవానీ నగర్, హుజూరాబాద్, 9347567236
22. బత్తుల జ్యోతి కుమార్, చందుర్తి, సిరిసిల్ల, 9494309439
23. డి. అభినందన్‌రెడ్డి, చింతకుంట, కరీంనగర్, 6301635007,
24. జానపట్ల కమల, రేకుర్తి, కరీంనగర్, 9440009303
25. లోక సుచిత్ర, 4-84, తిమ్మాపూర్ ఇబ్రహీంపట్నం, 8790537005
26. ఎ. సురేందర్ రెడ్డి, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్, హుజూరాబాద్, 9849010950
27. వి. ప్రణీత్‌రెడ్డి, చిప్పలపల్లి, ముస్తాబాద్,6309611942
28) జి. తిరుపతి, సాయినగర్, వేములవాడ, 9490093187
29) కొమ్మినేని అఖిల, వీక్లీ బజార్, జగిత్యాల, 9100128145
30) ఎ. సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ రోడ్, సుల్తానాబాద్, 9849083199
31) నేరేళ్ల రవీందర్, మల్లికార్జున్ నగర్, గోదావరిఖని, 9849512849.
32) ఎండీ ఇఫాత్ హుస్సేన్, పేట్ మొహల్లా, సిర్పూర్ (యు), 7989722441.
33) కోడూరి అనిత, చైతన్యపురి, కరీంనగర్ , 8790468747.
34) గుత్తుల శ్రీనివాసరావు, ఓరియంట్‌సిమెంట్ కాలని, కాసిపేట, 9441540979.
35) ఎండీ రిజ్వానుద్దిన్, ఇంద్రా నగర్, సుల్తానాబాద్, 9177864663.
36) కె.సునిత, జి.పి. నగర్ 1, కరీంనగర్, 8099304154
37) ఒడ్డెబిట్టు వర్మ, నాంనూర్, హాజీపూర్, మంచిర్యాల, 9392039885.
38) ఆర్.రాంచంద్రం, కందుగుల, కరీంనగర్, 9618075388.
39) బి.నవ్యశ్రీ, బొంతుపల్లి, వీణవంక, 9160778985.
40) బండ సింధుషా, లక్ష్మీపూర్, కాల్వశ్రీరాంపూర్, 9849458012.
41) పసునూరి లత, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 9154644624.
42) గంట వెంకటేశ్, శాంతినగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 8008390900.
43) జనగామ ముకేష్ రాజ్, వేములవాడ, 8919025322.
44) మన్‌హా మెహ్‌విష్, మామిండ్ల వాడ, హుజూరాబాద్, 7794898579.
45) కనుమల్ల సందీప్, పెద్దపల్లి, 9052488590.
46) మరాఠి రాజమల్లికార్జున్, నర్మాల, సిరిసిల్ల, 9573432434.
47) లక్ష్మినారాయణ, శ్రీరాంనగర్, కాగజ్‌నగర్, 6281516633.
48) నలపట్ల మల్లేశం, వేములవాడ, 9440073838
49) ఇ.సాత్విక లక్ష్మి, రాచపల్లి, ధర్మారం, 9490183338.
50) రేగుంట ప్రసాద్, గాంధీనగర్, లక్సెట్టిపేట, 8374825272.
51) దురిశెట్టి సత్యనారాయణ, బాలాజీ రోడ్, రాంనగర్, కోరుట్ల, 7386328515.
52) మతీన్ ఖాన్, కమాన్‌పూర్, 9949274280.
53) అటికేటి మిథిల్ సాయి, హమాలివాడ, మంచిర్యాల, 9177988783.
54) గడికొప్పల సాయిక్రిష్ణ, క్రిష్ణ కాలని, మంచిర్యాల, 9059351245.
55) పి.రాధ, భగత్‌నగర్, కరీంనగర్, 9618666346.
56) గోపగాని లక్ష్మినారాయణ గౌడ్, గంభీరావుపేట, సిరిసిల్ల, 9989170845.
57) శీలం మౌనిక, ఎఫ్.సి.ఐ, రామగుండం, 8686339313.
58) యం.సాయిచరణ్, మారుతి నగర్, కరీంనగర్, 8106176715
59) ఆర్.సుదర్శనం, భగత్‌నగర్, కరీంనగర్, 7893732181.
60) ఎం అజయ్, జ్యోతినగర్, కరీంనగర్, 7330741552.
61) పి.వేణుగోపాల్, పద్మశాలివీధి, కరీంనగర్, 9292104972.
62) కె.గంగుభాయ్, కోరుట్ల, జగిత్యాల, 9948775220.
63) కర్ణకంటి శ్రీనివాస్ , హరిహరనగర్, కరీంనగర్, 9849029454.
64) బి.నరేష్ , చెన్నూర్, 9959590901.
65) హుమేరా తస్నీమ్, హుజూరాబాద్ , 7794898579.
66) సాగర్ల మల్లేష్ , కేషన్‌పల్లి, ముత్తారం, పెద్దపల్లి, 9391405372.
67) కె.సత్యనారాయణ, రొంపికుంట, పెద్దపల్లి, 84649982455.
68) ఇ.కిరణ్, కందుగుల, హుజూరాబాద్, 9676108574.
69) పొట్టివత్తిని చక్రపాణి, వాణినగర్, జగిత్యాల, 9848430507.
70) జి.రవి, ఆరేపల్లి, కరీంనగర్ 9346568671.
71. కనుకం ప్రెమ్‌కుమార్, పోచమ్మ వాడ, జగిత్యాల, 9392065740
72. డి. హర్షిణి రెడ్డి, జీలకుంట, పోత్కపల్లి, ఓదెల, 6303053702
73. జి.కమల, బోయవాడ కరీంనగర్, 9059260574
74. వి. స్వాతిక్, అల్గునూరు, కరీంనగర్, 95504036146
75. చాడ నరేందర్, భగత్‌నగర్, కరీంనగర్, 7416418788
76. జి. రజిత, రాంనగర్, కరీంనగర్ 6301333765
77. సునీత, హనుమాన్‌నగర్, కరీంనగర్
78. కె. శంకరయ్య, 9-6-227, రాంనగర్, కరీంనగర్,9440850216
79. ఆర్. చరణ్య, గణేష్‌నగర్, కరీంనగర్
80. ఎ. భాగ్యలక్ష్మి, శ్రీహరినగర్, కరీంనగర్, 9949165313
81. మామిడి మల్లారెడ్డి, హుజూరాబాద్, 9247808961
82. సిల్వకల అనిల్, నాగారం రోడ్, రాయికల్, 9542589591
83. జె.సమ్మక్క, పోచమ్మవాడ, కరీంనగర్, 8897561655
84. కె.రిత్విన్, కరీంనగర్, 7893502655
85. జి. సంగీత, రోజ్ టాకీస్ దగ్గర, కరీంనగర్, 6301675411
86. మారాల కిరణ్ కుమార్, ఖాన్‌పుర, కరీంనగర్
87. కె.సతీష్, గౌరెడ్డిపేట, పెద్దపల్లి, 9676445162
88. జి. మల్లేషం, గన్నేరువరం, 9989366441
89. కె.ఎస్. మౌలిక, ఎన్‌జీవోస్ కాలనీ, కరీంనగర్, 9618828542
90) కాల్వ మల్లేష్, సోమగూడెం, బెల్లంపల్లి, 8639057563.
91) ఎన్.శ్రీకాంత్‌రెడ్డి, తిరుమల్‌నగర్, కరీంనగర్, 9391552578.
92) ఎ.స్వాతి, ఎస్.బి.ఐ ప్రక్కన, ఐబి తాండూర్, మంచిర్యాల, 9014535552.
93) అర్పియా ఫిర్‌దోస్, మానకొండూర్, 8019664900.
94) సి.హెచ్ సాయిరాం, శివనగర్, కరీంనగర్, 9346549136.
95) తుమ్మ రామస్వామి, చెర్ల బూత్కూర్, కరీంనగర్, 9110715918.
96) ముత్యాల సురేష్,బల్వంతాపూర్, మల్యాల, జగిత్యాల, 9052900855.
97) పి.సంతోష్ రెడ్డి, గణేష్‌నగర్, కరీంనగర్, 8466035989
98) పి.రాజేందర్, మెహర్‌నగర్, కరీంనగర్, 9912178002.
99) తక్కిటి రవీందర్‌రెడ్డి, తిమ్మాపూర్, కరీంనగర్, 9959530550.
100) విద్యామరి వర్షిణి, అంబేద్కర్ నగర్, కరీంనగర్, 9502591500.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిపై ఫిర్యాదు

చెన్నూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై సోమవారం బీఆర్ఎస్ నాయకులు చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీముఖ్యమంత్రి కేసీఆర్‌పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస నాయకులు రాజారమేష్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నవాజుద్దీన్, మాజీ సర్పంచు కృష్ణ, మాజీ ఎంపీపీ బాపు, మాజీకౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోటపల్లి : మాజీ సీఎం కేసీఆర్‌పై అసత్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమ వారం బీఆర్ఎస్‌నాయకులు చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ వాలా శ్రీనివాసరావు, సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులుమల్లయ్య, నారాయణ, స్వామి, మోహ న్‌రెడ్డి పాల్గొన్నారు.


పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైపూర్ : బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం మండల బీఆర్ఎస్ నాయకులు జైపూర్ ఎస్ఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. చెన్నూరు నియోజకవర్గ బీ ఆర్ఎస్ నాయకుడు రాజారమేష్, బీఆర్ఎస్ నాయకులు అరవిందరావు, మేడి తిరుపతి, రాంటెంకి లింగస్వామి, సంపత్, శేఖర్ పాల్గొన్నారు.

గర్మిళ్ల : కేంద్రమంత్రి బండి సంజయ్‌పై సోమవారం బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. కార్య క్రమంలో నాయకులు నరేష్, మల్లేష్, సుబ్బన్న, పవన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ సంఘాల నాయకులు మందమర్రి ఎస్సై రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సం దర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి డా. రాజా రమేష్, పట్టణ అధ్యక్షుడు రవిందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, బర్ల సదానందం, బండారి సూరి బాబు, మద్ది శంకర్, బట్టు రాజ్‌కుమార్, బడికెల సంప త్, ముత్యాల ఈశ్వర్, దాసరి రాజనర్సు, పూసాల ఓదెలు, పైడిమల్ల నర్సింగ్, రాంసురేష్ పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలతో ఆర్థిక భారం తగ్గుతుంది..

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్

దండేపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): వన్ నేషన్ వన్ ఎలక్షన్ జమిలి ఎన్నికలతో దేశానికి ఆర్థిక భారం తగ్గుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. దండేపల్లిలో పద్మశాలి సంఘం భవనంలో సోమవారం పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల నిర్వహించడం వల్ల ఓటర్లకు సమయం వృథా కాదన్నారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, మండల అధ్యక్షుడు రాజయ్య, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ గుండ రవీందర్, మండల ఇన్‌చార్జి గుండ ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్

లక్సెట్టిపేట: బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో నాయకులు సోమ వారం జమిలి ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ దేశం అంతటా ఒకేసారి అన్ని రకా ల ఎన్నికలు జరిగితే కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాలలో వన్ నేషన్ వ న్ ఎలక్షన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్ర మంలో నాయకులు రఘునాత్ వెరబెల్లి, ముఖేష్ గౌడ్, రమేష్ చంద్, పాల్గొన్నారు.

కాసిపేట : ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగ కుండా ఉంటుం దని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల కృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలం గాణ మోడల్ స్కూల్‌లో ఒకే దేశం ఒకే ఎన్నికపై నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్, సీనియర్ నాయకులు శంకర్, సంతోష్, పాల్గొన్నారు.

చెక్కు అందజేత

జైపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : మూడు నెలల క్రితం రోడ్డు ప్రమా దంలో గాయపడిన కాంట్రాక్టు కార్మికుడు గడ్డం శివసాయికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.66 వేల చెక్కు ను సోమవారం ఎన్టీపీపీ ఈడీ శ్రీని వాసులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ శివసాయి కాంట్రాక్టు కార్మికునితో పాటు క్రికెట్‌లో మంచి ఆటగాడిగా గుర్తింపు ఉందన్నారు. దీంతో ప్రమాదం విషయం తెలిసిన వెంటనే క్రికెట్ చీఫ్ కోఆర్డినేటర్ పంతుల, కో ఆర్డినేటర్లు బ్రహ్మం, సురేష్‌లు చొరవ తీసుకుని అధికారులు, ఉద్యోగులనుంచి ఈ మొత్తా న్ని సేకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధికారులు పంతుల, ప్రసాద్, మురళీధర్, తుకారం, బ్రహ్మం, సురేష్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ ఉన్నారు.

మంచిర్యాలలో ప్రేమ్‌సాగర్‌రావు ట్యాక్స్

● మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

గర్మిళ్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : భారతదేశంలో జీఎస్‌టీ టాక్స్ నడుస్తుంటే మంచిర్యాలలో పీఎస్‌టీ (ప్రేమ్‌సాగర్‌రావు టాక్స్) నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆరోపించారు. సోమవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల వసూలు మంచిర్యాలగా మారినందుకు బాధగా ఉంద న్నారు. ఎమ్మెల్యే ఇష్టం వచ్చినట్లు వసూళ్లకు పాల్పడుతున్నాడన్నారు. కలెక్టర్ కార్యాలయం 2023లో కూలగొట్టిన ఇండ్లను ప్రస్తుతం మళ్లీ కడుతున్నారని, అక్కడ కోట్లాది రూపాయలు వసూలు చేశాడన్నారు. లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ల దగ్గర కోట్లాది రూపాయలు వసూలు చేసిన ఎమ్మెల్యే విచ్చల విడి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

కన్నెపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : తనకు దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. ఆటోడ్రైవర్ సలీం సోమవారం తనఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని లింగాల నుంచి కన్నెపల్లికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో నాయకునిపేట కెనాల్‌వద్ద ఒక సెల్‌ఫోన్ కనిపించగా ఫోన్‌ను తీసుకుని ఆటోయూనియన్ ప్రెసిడెంట్ పందిర్ల అంజయ్యకు అప్పగించాడు. అతను సలీంను తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫోన్‌ను అందజేశారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన గోమాస శ్రీనివాస్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అతని సెల్‌ఫోన్‌ను అందజేశారు. ఆటో డ్రైవర్ సలీం, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ అంజయ్యను ఎస్ఐ గంగారాం, పోలీసులు అభినందించారు.

ఘనంగా క్షయవ్యాధి నిర్మూలనా దినోత్సవం


వెంకట్రావ్‌పేట పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

లక్సెట్టిపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచక్షయవ్యాధి నిర్మూలనదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. క్షయవ్యాధి నిర్మూళనకు నినాదాలు చేస్తూ ఫ్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీబీ, క్షయ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బంది ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, పీహెచ్‌సీ సూపరిండెంట్ డాక్టర్ సతీష్, వైద్యులు సురేష్, సుదక్షణదేవి, శృతి, పవిత్ర, స్రవంతి, సూపర్‌వైజర్ సురేష్, టీబీ కౌన్సిలర్ ఆంజనేయులు, ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాస్‌రెడ్డి, మా నస, అజీబీర్‌ఖాన్ పాల్గొన్నారు.

గర్మిళ్ల : క్షయ నివారణకోసం అన్ని చర్యలు తీసుకుంటున్నా మని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సోమవారం మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి సురేందర్, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, నాంహెల్త్ ఎడ్యుకేటర్లు, నాందేవ్, శ్రీనివాస్, పద్మ పాల్గొన్నారు.

చెన్నూరు : క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సత్యనారాయణ కోరారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'పది' పరీక్షలు సజావుగా నిర్వహించాలి

● కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. నస్పూర్ పట్టణంలో తీగల్ పహాడ్, సింగరేణి హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్‌లో ఏర్పాటుచేసిన పదవతరగతి పరీక్షకేంద్రాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలల్లో తాగు నీరు, విద్యుత్ సరఫరా, బస్సులు, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్‌ప్యాకేట్లను అందుబాటులో ఉంచామన్నారు.

ఆస్తి పన్ను చెల్లించలేదని అటవీ శాఖ కార్యాలయాలకు తాళాలు

చెన్నూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను చెల్లించలేదని చెన్నూరు పట్టణంలోని అటవీ రేంజ్, డివిజన్ కార్యాలయాలకు సోమవారం మున్సిపల్ అధికారులు తాళాలు వేశారు. ఏనిమిదేళ్లుగా పన్నుల బకాయిలు రూ. 3.43 లక్షలు చెల్లించాల్సి ఉంది. అప్పటి నుంచి చెల్లించకపోవడంతో మున్సిపల్ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా అటవీ శాఖ అధికారులు స్పందించకపోవడంతో మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ సోమవారం తన సిబ్బందితో కలిసి అటవీ శాఖ కార్యాలయాలకు వెళ్లి తాళాలు వేశారు. ఈ విషయాన్ని అటవీ శాఖ ఉన్నతాధికారుల ఉన్నతాధి కారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఇరు శాఖల అధి కారులతో చర్చించిన కలెక్టర్ పన్నుల చెల్లింపులకు వారం రోజుల గడువు విధించారు. దీంతో సిబ్బంది వేసిన తాళాలను తీశారు.

ఖాతాదారుల సేవలో యూనివర్సల్ బ్యాంక్

కలెక్టరేట్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): యూనివర్సల్ కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ 47వసర్వసభ్య సమావేశం సోమవారం పట్టణం లోని బ్యాంక్ సొంత భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ వి.వినయ్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంక్‌కు 2024-25 అర్థవార్షిక సంవత్సరంలో రూ.48.28 లక్షలు(అడిట్ కానిది) నికరలాభం వచ్చిందన్నారు. మంచిర్యాల, సీసీసీలలో ఏటీఎం సౌకర్యం కల్పించామని తెలిపారు. బ్యాంక్ ఇన్‌చార్జి సీఈవో కెవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ త్వరలో భూపాలపల్లి, గోదావరిఖనిలో బ్యాంక్ బ్రాంచీలు నెలకొల్పు తున్నామని తెలిపారు. ఐఎంపీఎస్, యూపీఐ సేవలు అందిస్తామని తెలిపారు. బ్యాంక్ వైస్ చైర్మన్ జి. పూర్ణచంద్ర రావు, డైరెక్టర్లు కెఎస్ఎంరావు, జి. కృష్ణమూర్తి, జె. శ్రీదేవి, కె. బక్కయ్య ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మంచిర్యాలక్రైం, మార్చి24(ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీజేపీ మండలఅధ్యక్షుడు గడ్డం స్వామిరెడ్డి అన్నారు. రైతాంగ సమస్యల కోసం దండేపల్లి మండలంలో బీజేపీ నిర్వహిస్తున్న రైతు ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా హాజీపూర్ బీజేపీ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్, మండల ఉపాధ్యక్షుడు ఉట్నూరి రాజనర్సు, జూపాక ధర్మయ్య, వెంకట రెడ్డిలు ఉన్నారు.

యువకులకు జెర్సీల పంపిణీ

దహెగాం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల కేంద్రానికి చెందిన 25 మంది క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను బీజేపీ మండలాధ్యక్షుడు ధనుంజయ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, రాజు, రమేష్, ప్రదీప్, రోషన్, సత్యనారాయణ, శ్రీనివాస్, మహేష్, భీమన్న, సురేష్‌గౌడ్, సాగర్ పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు



స్వాధీనం చేసుకున్న నాటు సారాతో ఎక్సైజ్ అధికారులు

బెజ్జూరు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబాడీగూడ, ముంజంపల్లి, బారెగూడ గ్రామాల్లో నాటు సారా స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి అయిదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఈ దాడుల్లో 25 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల బెల్లం పానకం పట్టుకున్నట్లు తెలిపారు. పాత నేరస్తులు తొమ్మిది మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత

కౌటాల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో చదువుకుంటున్న దివ్యాంగుడు రౌతు మహేష్‌కు ఎంఈవో హన్మంతు వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ భవిత సెంటర్‌కు విద్యార్థులు సక్రమంగా వచ్చి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం గణపతి, ఉపాధ్యాయులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

- పుట్టెడు దుఃఖంలోనూ తప్పని నిరీక్షణ
- జిల్లాలో సిర్పూర్(టీ), ఆసిఫాబాద్‌లోనే శవపరీక్ష కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న వివిధ మండల ప్రజలు



శవ పరీక్ష.. ఓ శిక్ష



పాత తాలుకా కేంద్రం ఉన్నప్పుడు వాంకిడిలో ఏర్పాటు చేసిన మార్చురీ

వాంకిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అయిన వారు చనిపోయి ఆవేదనలో కుటుంబసభ్యులు ఉంటే... శవపరీక్ష కోసం అంతకుమించిన యాతన అనుభ వించాల్సి వస్తోంది. జిల్లాలో హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనుమానా స్పద స్థితిలో మృతి చెందితే శవ పరీక్ష చేయించేందుకు బాధిత కుటుంబసభ్యులకు అష్టకష్టాలు తప్పడంలేదు. నిరుపేదలకు రాను పోను వాహన ఖర్చులతో పాటు శవ పరీక్ష సమయం లో వైద్య సిబ్బందికి ఇచ్చే ఖర్చులు తలకుమించిన భారం అవుతోంది. మారుమూల గ్రామాల నుంచి శవపరీక్ష కోసం సిర్పూర్(టీ)కి వెళ్లాలంటే ఆ ప్రాంత ప్రజలకు రానుపోనూ 100 కిలోమీటర్లు ప్రయాణిం చాల్సి ఉంటుంది. అదే ఆసిఫాబాద్ వెళ్లాలంటే ఈ ప్రాంత వారికి రానుపోనూ 30 నుంచి 40 కిలో మీటర్లు ప్రయాణించాల్సి రావడం, తీరా వెళ్లాక అక్కడ గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. మృత దేహాలను మార్చురీకి తరలించే వాహనాలకు సాధారణంగా అధిక డిమాండ్ ఉంటుంది. దూరం ఎక్కువైతే ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. శవపరీక్ష పూర్తి చేసుకొని వచ్చేసరికి ఎక్కువ సమయం పడుతుండడంతో అంత్యక్రియలకూ ఆలస్యం అవుతుంది. ఇది బాధిత కుటుంబాలకు మరింత ఆవేదన కలిగిస్తోంది.

● నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులే...

సిర్పూర్(టీ) నియోజకవర్గంలోని దహెగాం, బెజ్జూర్, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, కౌటాల మండలాల మారుమూల ప్రాంతాల నుంచి సిర్పూర్(టీ) మార్చురీకి వెళ్లాలంటే దాదాపు 100 కిలోమీటర్లు దూరం అవుతుంది. రానుపోనూ 200 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. మృతదేహాలను తీసుకెళ్లేందుకు ప్రైవేటు వాహనాలవారు ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయడం, మార్చురీలో సకాలంలో పోస్టుమార్టం జరగకపోవడంతో ఒక పక్క శవపరీక్ష కోసం నిరీక్షించడమే కాకుండా ఆర్థిక భారంతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

● ఏజెన్సీ ప్రాంత వాసులకు తప్పని ఇబ్బందులు..

ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలు లింగాపూర్, జైనూర్, సిర్పూర్(యు) నుంచి పోస్టుమార్టం కోసం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు సివిల్ ఆసుపత్రికి వెళ్లాలి. ఈ మండలాల ప్రజలు ఉట్నూర్ సామాజిక ఆసుపత్రికి వెళ్లాలంటే 50 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. రెబ్బెన, వాంకిడి, కెరమెరి, తిర్యాణి మండలాల నుంచి పోస్టుమార్టం కోసం ఆసిఫాబాద్ సామాజిక ఆసుపత్రికి తీసుకువెళ్లా లంటే 30 నుంచి 40 కిలోమీటర్లు దూరభారం అవుతుంది. వాంకిడి పాత తాలుకా కేంద్రం ఉన్న ప్పుడు వాంకిడి ఆసుపత్రిలోనే పోస్టుమార్టం కేంద్రం ఉండేది. మండలాల ఏర్పాటు తరువాత ఇక్కడి నుంచి పోస్టుమార్టం కేంద్రాన్ని ఎత్తేశారు. జిల్లాలోని పలుమారుమూల మండలాలకు సీహెచ్‌సీ సౌకర్యం కల్పించి శవపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధిత కుటుంబాలకు ఇబ్బందులు తప్పుతాయి.

వాంకిడి, కౌటాల, జైనూర్‌లో ఏర్పాటు చేయాలి

-అజయ్‌కుమార్, వాంకిడి మాజీ జడ్పీటీసీ



జిల్లాలోని కౌటాల, జైనూర్, వాంకిడి మండలాల్లో శవపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమీప మండలాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కౌటాలలో శవపరీక్ష ఏర్పాటు చేస్తే చింతలమానెపల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట మండలాల వారికి దూరభారం తగ్గుతుంది. వాంకిడి, జైనూర్‌లలో ఏర్పాటు చేస్తే ఏజెన్సీ గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. పాత తాలుకా కేంద్రంగా ఉన్నప్పుడు వాంకిడిలో శవపరీక్ష కేంద్రం ఉండేది. మండలాల ఏర్పాటు తరువాత ఇక్కడి నుంచి తీసివేశారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాధితులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం శవపరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

వార సంతకు రూ.8,49,000 ఆదాయం

వాంకిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వాంకిడి వార సంతకు సోమవారం స్థానిక గ్రామ పంచాయతీలో నిర్వహించిన వేలం పాటలో రూ.8,49,000 ఆదాయం వచ్చినట్లు ఎంపీవో ఖాజా అజీజుద్దీన్ తెలిపారు. సోమవారం వార సంతకు నిర్వహించిన వేలం పాటలో నలుగురు పాల్గొనగా ఆసిఫాబాద్‌కు చెందిన శంకర్ అనే వ్యక్తి వేలం పాటను దక్కించుకున్నట్లు తెలిపారు. వేలం పాటలో వచ్చిన నిధులతో వార సంతలో వినియోగదారులు, వ్యాపారుల కోసం సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలపారు. కార్యక్రమంలో కార్యదర్శి శివ, బిల్ కలెక్టర్ గోవింద్, మాజీ సర్పంచ్ తుకారాం తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: కెరమెరి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే వార సంతకు సోమవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో నలుగురు పాల్గొనగా ప్రకాష్, భూమన్న పోటీ పడి భూమన్న రూ.2,91,00 వేలం పాట దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజద్‌పాషా, కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట: మండల కేంద్రంలోని ఎల్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఆల్బర్ట్ ఆధ్వర్యంలో వార సంతకు వేలం పాట నిర్వమించారు. టాకిరె హరీష్ అనే వ్యక్తి రూ.1,55,200కు వేలం దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

28న వార సంతకు వేలం

దహెగాం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే వార సంతకు ఈ నెల 28న వేలంపాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి ప్రణీత్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 25 వేలరూపాయల దరావత్తు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

జైనూర్: జైనూరు మేజర్ గ్రామపంచాయతీ వేలంపాటను ఈ నెల 26కు వాయిదా వేసినట్లు ఈవో కోరేంగ ఆనంద్‌రావ్ తెలిపారు. సోమవారం నిర్వహించాల్సిన వేలం పాటకు వేలం దారులు గైర్హాజరుకావడంతో వాటిని ఈ నెల 26 నిర్వహించడం జర్గుతుందన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలో ప్రతీ శనివారం నిర్వహించే వార సంతకు వేలంపాట నిర్వహించాల్సి ఉండగా వ్యాపారులు హాజరు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీవో సత్యనారాయణ, ఈవో తిరుపతి తెలిపారు.

వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

జైనూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ వాసులకు తగిన సదుపాయాల కల్పనకు నిధుల అవశ్యకత ఉందని, ఇందు కోసం ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

పూలాజీ బాబా చూపిన ధ్యానమార్గంలో నడవాలి



మాట్లాడుతున్న కేశవరావు

వాంకిడి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సద్గురు పూలాజీ బాబా చూపిన ధ్యానమార్గంలో ప్రతీ ఒక్కరు నడవాలని పూలాజీ బాబా తనయుడు కేశవరావు సూచించారు. సోమవారం మండలంలోని సవ్వాతి గ్రామంలో నిర్వహించిన ధ్యాన కేంద్రం వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ధ్యాన కేంద్రం కమిటీ సభ్యులు భగవంతరావు, సోమాజీ, హిరీషన్, సంతోష్, భీంరావు, ఎస్.భీంరావు, నానాజీ, బాపురావు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీహెచ్‌పీఎస్(వికలాంగుల హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇస్లాంటీన్ హసన్ మాట్లాడుతూ అలింకో సంస్థ ద్వారా దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు అయిదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దివ్యాంగులు రాజయ్య, శ్రీనివాస్, తాజ్, మొండయ్య పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం: డీఎస్పీ

కౌటాల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటముల సహజమని డీఎస్పీ రామానుజం అన్నారు. కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కౌటాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 16 రోజులుగా నిర్వహిస్తున్న కౌటాల ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటము లు సహజమని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా గెలుపు కోసం కు ప్రయత్నించాలని సూచించారు. విన్నర్ స్టెర్లింగ్ పంప్ గేమ్ చేంజర్స్ జట్టుకు ఎమ్మెల్సీ దండె విఠల్ తరఫున మాజీ ఎంపీపీ విశ్వనాథ్ లక్ష రూపాయలతో పాటు షీల్డ్ ప్రదానం చేయగా, రన్నరప్‌గా నిలిచిన ఎస్ఎన్‌పీఎన్ జట్టుకు స్వర్గీయ ముత్యం రాజయ్య జ్ఞాపకార్థం డీఎస్పీ, కౌటాల సీఐ రమేష్ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మౌనిష్, ఉప సర్పంచ్ తిరుపతి, బాపు, రవీందర్‌గౌడ్, కౌటాల స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు గోపాల్, రాజు, ఉమాపతి, అశోక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరించాలని గ్రామస్థుల నిరసన



ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

కాగజ్‌నగర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్, బురుదగూడ తదితర గ్రామాల్లో కరెంటు సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ నాలుగు రోజులుగా కరెంటు సరఫరా లేక పోవటంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సాయంత్రం కల్లా కరెంటు సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్సీ

కౌటాల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్సీ దండె విఠల్ సూచించారు. సోమవారం కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జైబాపు, జై భీం, జై సంవిధాన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపర్చాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, మాజీ ఎంపీపీలు విశ్వనాథ్, నానయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలువురు సోమవారం కలెక్టరేట్ ఎదట ధర్నా నిర్వహించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబందించి జగదాంబ మెస్ రూ.18 లక్షలు, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గానికి సంబంధించి వీడియో గ్రాఫర్లకు రూ.33 లక్షలు, గురుప్రసాద్ ఆటో మొబైల్స్ రూ.17 లక్షలు, విట్రావెల్స్, అయిదు లక్షలు, హోం కంప్యూటర్స్‌కు రూ.9.5 లక్షలు, సిరి ఫ్లెక్సీకి అయిదు లక్షలు చెల్లించాల్సి ఉంది. ఎన్నికలు జరిగి సంవత్సరం గడుస్తున్నా తమకు నిధులు విడుదల చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని నిర్వాహకులు వాపోయారు. గత జనవరి నెలలో జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డికి సైతం తాము విన్నవించి వినతిపత్రం సమర్పించామన్నారు. కార్యక్రమంలో మెస్ యజమాని, వీడియో ఫొటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఎల్‌ఆర్‌ఎస్ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

వాంకిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): లే అవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లింపులపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సూచించారు. వాంకిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబందించిన వివరాలను కార్యదర్శి శివను సోమవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంలో ఎల్‌ఆర్‌ఎస్-2022లో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు ఈ నెల 31వ తేదీలోగా 100 శాతం చెల్లించిన వారికి 25 శాతం రుసుము మినహాయింపు ఉందని ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటిపన్నులు 100 శాతం వసూలు చేయాలని గ్రామపంచాయతీల్లో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి వార్డులు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన హెడ్ నర్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ అవరణలో చేపట్టిన ఇందిరమ్మ నమూనా నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ఖాజా అజీజోద్దిన్, వైద్యాధికారి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

వాంకిడి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. 100 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

'వన్ నేషన్.. వన్ ఎలక్షన్'తో ఆర్థిక వ్యవస్థ పటిష్టం

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వన్ నేషన్, వన్ ఎలక్షన్‌తో ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని జిల్లా కన్వీనర్ నాగేశ్వర్‌రావు, దర్శకులు నాగబాల సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల దేశానికి ఆర్థిక నష్టం జరగదన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కరుణాకర్‌గౌడ్, రమేష్, లింగయ్య, రామారావు, వెంకన్న, శ్రీరాములు, సుగుణాకర్, కనకమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో ఎన్నికల ఖర్చు తగ్గుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆసిఫాబాద్ జిల్లా కో కన్వీనర్ వీరభద్రాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నికల వల్ల ఎన్నికల ఖర్చు తగ్గి ఎన్నికల కోడ్ అనేది దేశమంతటా ఒకే సారి ఉండి పనులు సజావుగా చేసుకునే వీలు ఉటుందని, దేశ ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

రెబ్బెన, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్డు నుంచి బెల్లంపల్లి వైపు అక్రమంగా తరలిస్తున్న నాలుగు పశువులను పట్టుకున్నామని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తమకు వచ్చిన సమాచారం మేరకు గోలేటి సీహెచ్‌సీ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుంగా టీజీ 36 టీ 2007 నంబర్ గల వాహనంలో నాలుగు పశువులు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

వాంకిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల బంబార గ్రామంలో బారెగూడ కాలనీలో ఇటీవల వడై దేవాజీ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయింది. గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి రూ.23,750 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బంబార యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

కాగజ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేట్టు చూడాలని సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ గ్రామాల నుంచి పలువురు దరఖాస్తు దారుల నుంచి వచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపిస్తున్నట్టు, త్వరితగతిన పరిష్కరించేట్టు అధికారులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో పలు కాలనీల్లో నేలమట్టమైన చెట్లను, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను సబ్ కలెక్టర్ పరిశీలించారు.

క్షయరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- డీఎంహెచ్‌వో సీతారాం



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో సీతారాం

ఆసిఫాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి రహిత జిల్లాగా తిర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సీతారాం అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధిపై ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని సూచించారు. వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటే మందులు ఉచితంగా ఇస్తామని తెలిపారు. అనంతరం క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది అజీముద్దీన్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలన, వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని వైద్యాధికారి అశ్విని సూచించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి



నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వడగళ్ల వానతో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.50వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని నజ్రుల్‌నగర్ క్యాంపులతో పాటు పలు గ్రామాల్లో వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి లెండుగురే శ్యాంరావు, ఆవుల రాజ్‌కుమార్, కాశపాక రాజు, అనూప్, నిత్యానంద్, గోకుల్, బీనా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

పెంచికలపేట, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మజీద్ ఆవరణలో ముస్లింలకు ఎమ్మెల్సీ దండె విఠల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు సోమవారం ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ గణపతి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎస్సై కొమురయ్య, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు కృష్ణ, రాజన్న, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ దండె విఠల్

చట్టాలపై అవగాహన ఉండాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం ఇన్‌చార్జి ఎస్సైలు

వాంకిడి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఇన్‌చార్జి ఎస్సైలు వెంకటేష్, శిరీష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు గురైతే వెంటనే షీ టీంను సంప్రదించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా షీటీం నంబర్ 8712670564లో సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ మీనా, సిబ్బంది, షీటీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.